RNI NO: APTEL/2013/50066




ప్రపంచ వ్యాప్తంగా సుమారు రెండు లక్షల మంది ఈ-మెయిల్ చందాదారులు కలిగిన ఏకైక పత్రిక www.punnami.in

స్థాపితం : 2008

# పున్నమి

తెలుగు దిన పత్రిక




NELLORE I AMARAVATHI I TIRUPATI I KURNOOL I ANANTHAPURAM I TADEPALLIGUDEM I VISHAKAPATNAM I KADAPA I HYDERABAD I KARIMNAGAR I NIZAMABAD I NALGONDA I MAHBUBNAGAR I KHAMMAM I

నెల్లూరు సంపుటి:13 సంచిక:127 ఎడిటర్:సర్వేపల్లి కోటేశ్వరరావు 7-12-2025, ఆదివారం పేజీలు: :8 వెల:రూ.1-00

## విమాన ఛార్జీల పెంపుపై కేంద్రం ఆగ్రహం..



న్యూఢిల్లీ 6 డిసెంబర్ (పున్నమి ప్రతినిధి) దేశంలో విమాన టికెట్ల ధరల పెంపుపై కేంద్రం రంగంలోకి దిగింది. విమాన ఛార్జీలను పెంచడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది కేంద్ర విమానయాన శాఖ ఇండిగో ఫ్లైట్స్ రద్దైన మార్గాల్లో ధరలను క్రమబద్ధీకరించాలని సూచించింది.

దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభం నేపథ్యంలో.. కొన్ని విమానయాన సంస్థలు ఆసరాగా తీసుకోవడంతో టికెట్ ధరలకు రెక్కలొచ్చాయి. ఇలా ఇష్టానుసారంగా ధరలు పెంచడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన విమానయాన శాఖ.. ఛార్జీలు పెంచితే ఊరుకునేది లేదని హెచ్చరించింది. ప్రయాణికులపై అదనపు ఆర్థిక భారం పడకుండా జాగ్రత్త వహించాలంది. కొత్తగా నిర్ణయించిన ఛార్జీలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొంది.

## 500కి.మీ వరకు రూ.7500: విమాన టికెట్ ధరలు నిర్ణయించిన కేంద్రం

న్యూఢిల్లీ 6 డిసెంబర్ (పున్నమి ప్రతినిధి) దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సేవల్లో అంతరాయం వల్ల ప్రయాణికులు గమ్యస్థానాలు చేరుకోలేక ఇబ్బంది పడుతున్నారు. ఈ పరిస్థితిని కొన్ని విమానయాన సంస్థలు ఆసరాగా తీసుకోవడంతో టికెట్ ధరలు ఆకాశన్నంటుతున్నాయి. తాము టికెట్ల కోసం అధిక ధరలు చెల్లించినట్లు పలువురు ఎక్స్ వేదికగా పోస్టులు పెడుతున్నారు. ఈ అవకాశవాద ధరల పెంపు విషయం తన దృష్టికి రావడంతో శనివారం కేంద్రం రంగంలోకి దిగింది. ప్రయాణికులను అధిక ఛార్జీల భారం నుంచి రక్షించేందుకు చర్యలు చేపట్టింది. ధరల నియంత్రణను తీసుకువచ్చామని, వాటిని పాటించాలని ఆదేశించినట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వెల్లడించింది

ఎకానమీ క్లాస్‌లో కి.మీ.వారీగా గరిష్ఠ ఛార్జీలు ఇలా..

500కి.మీ వరకు - రూ.7,500

500-1000కి.మీ - రూ.12,000

1000-1500కి.మీ - రూ.15,000

1500కి.మీ.దాటితే - రూ.18,000

“అంతరాయాల సమయంలో అసాధారణంగా ఛార్జీలను పెంచడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఈ తరహా అవకాశవాద ప్రవర్తన నుంచి ప్రయాణికులను రక్షించేందుకు చర్యలు చేపడుతున్నాం. ప్రభావిత మార్గాల్లో న్యాయబద్ధమైన ఛార్జీలను నిర్ధరించేందుకు మంత్రిత్వశాఖ తన నియంత్రణ అధికారాలను ఉపయోగించుకుంది. కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకునేవరకు కొత్తగా సూచించిన పరిమితులను కచ్చితంగా పాటించాలి. వందల సంఖ్యలో విమాన సర్వీసులు రద్దయిన నేపథ్యంలో సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు, వైద్యసహాయం అందాల్సిన ప్రయాణికులు సీట్లు దొరక్క ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ధరలపై నియంత్రణ ఉండేలా, దోపిడీని నిరోధించాల్సిన అవసరం ఉంది’’ అని మంత్రిత్వశాఖ వెల్లడించింది.ఆర్‌సీఎస్‌-యూడీఏఎన్ ) విమానాలు, బిజినెస్ క్లాస్‌కు ఈ ఛార్జీలు వర్తించవని కేంద్రం వెల్లడించింది. ధరల స్థిరీకరణ జరిగేవరకు లేక తదుపరి సమీక్ష జరిగేవరకు ఈ పరిమితులు అమల్లో ఉంటాయని వెల్లడించింది.

ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పేర్కొంది.



కేంద్ర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు అధికారులతో సమీక్ష జరిపిన అనంతరం ఈ ప్రకటన వెలువడింది. ఎయిర్‌లైన్స్, ట్రావెల్ ప్లాట్‌ఫామ్స్‌పై ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టిపెట్టడంతో ఎప్పటికప్పుడు ధరలపై పర్యవేక్షణ ఉంటుందని అధికారులు వెల్లడించారు. కరోనా సమయంలోనూ కేంద్రం ఇలా ధరల పరిమితిని విధించింది.

పెండింగ్ రీఫండ్స్‌ను వెంటనే చెల్లించాలి: కేంద్రం

ఎలాంటి జాప్యం లేకుండా పెండింగ్‌లో ఉన్న రీఫండ్‌లను వెంటనే చెల్లించాలని మంత్రిత్వ శాఖ ఆదేశించింది. రద్దయిన, ఆలస్యమవుతోన్న విమాన సర్వీసులకు సంబంధించి రీఫండ్ ప్రక్రియను ఆదివారం రాత్రి 8 గంటల కల్లా పూర్తి చేయాలని స్పష్టం చేసింది. రద్దు కారణంగా ఇప్పటికే ప్రభావితమైన ప్రయాణికులపై రీ షెడ్యూలింగ్ ఛార్జీలు విధించకూడదని తన ఆదేశాల్లో పేర్కొంది. ప్రయాణికుల లగేజీలను 48 గంటల్లో ఎవరివి వారికి అప్పగించాలని వెల్లడించింది. ఈ రీఫండ్ ప్రక్రియలో జాప్యం చేసినా లేక ఆదేశాలను బేఖాతరు చేసినా చర్యలు తప్పవని హెచ్చరించింది.

గత కొన్ని రోజులుగా వందల సంఖ్యలో ఇండిగో(ఎనిటతిణనీ) సర్వీసులు రద్దవుతున్న సంగతి తెలిసిందే. శనివారం కూడా పలు ఎయిర్‌పోర్టుల్లో వందలకు పైగా దేశీయ సర్వీసులు రద్దయ్యాయి. ఈ నేపథ్యంలో దిల్లీ ఎయిర్‌పోర్టు ప్రకటన విడుదల చేసింది. సర్వీసుల పునరుద్ధరణ జరుగుతోందని, అయితే కొన్ని సరీసులపై ప్రభావం కొనసాగుతోందని వెల్లడించింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు రైల్వే కూడా రంగంలోకి దిగింది. కొన్ని రైళ్లకు అదనపు బోగీలను జోడించడంతో పాటు, ప్రత్యేకంగా రైళ్లను కూడా నడుపుతోంది.

## ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తాం: రేవంత్‌రెడ్డి

దేవరకొండ: 6 డిసెంబర్ (పున్నమి ప్రతినిధి) ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు



ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

“పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ. నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇచ్చింది. రేషన్ కార్డులపై దొడ్డు బియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నాం. పేదల ఆకలి తీర్చినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని మన ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తోంది. దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. గుజరాత్ సహా దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్న బియ్యం ఇవ్వట్లేదు. యూపీఏ ప్రభుత్వ హయాములో రాష్ట్రంలో 25లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగింది. గత పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలి. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశాం. లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించిందే ఇందిరమ్మ ప్రభుత్వం.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసింది. ఒకే విడతలో రూ.2లక్షల చొప్పున రూ.21వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ కలిసేవారు కాదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌లోకి ఎవ్వరినీ రానివ్వలేదు. కానీ, నిన్న ఇద్దరు సర్పంచ్‌లను కూర్చోబెట్టుకుని మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని చెబుతున్నారు. కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఎస్ఎల్‌బీసీ పనులు ప్రారంభించగానే సొరంగంలో దురదృష్టవశాత్తూ ప్రమాదం జరిగింది. సొరంగంలో ప్రమాదం జరిగితే భారత రాష్ట్ర సమితి నేతలు సంబరపడ్డారు. ఏదేమైనా టన్నెల్‌ను పూర్తి చేసి నీరు అందిస్తాం” అని సీఎం అన్నారు. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు సభలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడింది.. సీఎం చంద్రబాబు కితాబు

అమరావతి, 6 డిసెంబర్ (పున్నమి ప్రతినిధి) సమీక్షలు వన్ టు వన్ భేటీల ద్వారా దాదాపు అందరి ఎమ్మెల్యేల పనితీరు మెరుగుపడిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. మరో 37మంది ఎమ్మెల్యేల పనితీరు మరింత మెరుగుపడాల్సి ఉందని సూచించారు. ఇవాళ(శనివారం) అమరావతిలోని కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న నేతలతో చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో పలు కీలక అంశాలపై నేతలకు దిశానిర్దేశం చేశారు.

ప్రతీ ఒక్కరి పనితీరుపైనా నాలుగైదు మార్గాల్లో ఖచ్చితమైన సర్వే నివేదికలు తెప్పించుకుంటున్నానని పేర్కొన్నారు. బీజేపీకి ఆర్ఎస్ఎస్ ఎలాంటి పదవులు ఆలోచించకుండా నిస్వార్థంగా పనిచేస్తోందని ప్రస్తావించారు. అదే తరహాలో మన ఐడియాలజీ ప్రకారం పార్టీ కేడర్‌ను సిద్ధం చేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. స్కూల్ ఇన్నోవేటివ్ పార్టనర్‌షిప్ సమ్మిట్ పేరుతో వినూత్న



కార్యక్రమానికి శ్రీకారం చుడదామని సూచించారు.

విద్యార్థుల్లో ప్రతిభ వెలికి తీసేందుకు రతన్ టాటా ఇన్నోవేటివ్ హబ్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహిద్దామని తెలిపారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు గంటలు మీడియా సమావేశం పెట్టిన విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువచ్చారు నేతలు. నెలకోసారి వచ్చి విజ్ఞత కోల్పోయి మాట్లాడేవారి మాటలకు విలువ లేదని ఎద్దేవా చేశారు. ప్రజలే వారికి బుద్ధి చెబుతారని తెలిపారు జగన్ మాట్లాడే అర్థం పర్థం లేని మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## నాపై దుష్ప్రచారం చేస్తున్నారు.. పరకామణి చోరీ నిందితుడు రవికుమార్

తిరుమల 6 డిసెంబర్ (పున్నమి ప్రతినిధి) : టీటీడీ పరకామణి చోరీ కేసుపై నిందితుడు రవికుమార్ ( కీలక వ్యాఖ్యలు చేశారు. తాను పెద్ద జీయ్యర్ మఠంలో గుమస్తాగా పని చేస్తూనే.. పలు వ్యాపారాలు చేశానని ప్రస్తావించారు. రెండేళ్ల క్రితం పరకామణిలో చోరికి పాల్పడ్డానని తెలిపారు. పరకామణిలో చోరీ చేయడాన్ని మహాపాపంగా భావించి.. తాను, తన కుటుంబం తమ ఆస్థిలో 90 శాతం వేంకటేశ్వరస్వామివారికి రాసి ఇచ్చామని వివరించారు. తాను ఎవరి ఒత్తిడిలకు తల్లోగలేదని చెప్పుకొచ్చారు. ఇవాళ(శనివారం) తిరుమల వేదికగా మీడియాతో మాట్లాడారు రవికుమార్.



తన ఆస్థిని, డబ్బులను కానీ తాను ఎవరికీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. తనను కొంతమంది బ్లాక్‌మెయిల్ చేశారని.. వారిపై కేసు కూడా పెట్టానని ప్రస్తావించారు. తాను కొన్ని శస్త్ర చికిత్సలు చేయించు కున్నానని.. కొంతమంది తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. న్యాయస్థానం ఆదేశిస్తే.. ఎలాంటి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి అయిన తాను సిద్ధమని చెప్పుకొచ్చారు. తాను, తన కుటుంబం తీవ్ర క్షోభ అనుభవిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా తమపై తప్పుడు ప్రచారం చేయొద్దని రవికుమార్ పేర్కొన్నారు.

## గిరిజనులకు జీవనోపాధి మార్గాలు పెంచాలి

అమరావతి, 6 డిసెంబర్ (పున్నమి ప్రతినిధి) : గిరిజనులకు జీవనోపాధి మార్గాలు పెంచాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ) సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారులతో ఇవాళ(శనివారం) ఏపీ సచివాలయంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ నేపథ్యంలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు పవన్ కల్యాణ్.



గిరిజనులకు జీవనోపాధి మార్గాలపై పకడ్బందీ ప్రణాళికను అమలు చేయాలని మార్గనిర్దేశం చేశారు. గిరిజన ఉత్పత్తుల పెంపు, మార్కెటింగ్ అవసరమని చెప్పుకొచ్చారు. ఎకో టూరిజం మీద అవగాహన కల్పిస్తే ఆదాయ వృద్ధి చెందుతుందని సూచించారు. యువతలో నిరుద్యోగం లేకుండా చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో సినిమాలు, సీరియళ్ల షూటింగ్ జరిగేలా ప్రోత్సహించాలని సూచించారు పవన్ కల్యాణ్.

ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉద్యాన పంటలకు అనుసంధానం ద్వారా మంచి ఫలితాలు రాబట్టాలని మార్గనిర్దేశం చేశారు. అడవిని నమ్ముకొని బతికే గిరిజనుల జీవన ప్రమాణాలు పెరిగేలా యంత్రాంగం పనిచేయాలని ఆదేశించారు. గిరిజనుల ఆదాయ మార్గాలు పెంచాలని.. దానికి తగినట్లుగా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

పున్నమి

## రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి భారతరత్న అయినా శ్రీ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన యువ నాయకులు

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం. పున్నమి ప్రతినిధి

ప్రపంచ మేధావి, భారతరత్న, శ్రీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా ముస్తాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం తరఫున ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ గ్రామ



అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నల్ల నర్సయ్య, మాజీ ఎంపిటిసి దుబ్బాక స్వేచ్ఛ , సీనియర్ నాయకులు సుంచు మల్లయ్య, మీసా శంకర్, దుబ్బాక రాజు, కొల్లూరి నాగరాజు, ఎట్లా వెంకటయ్య, సుంచు సుదర్శన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, గుండెల్లి శ్రీనివాస్, మిరియాలుకార్ శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు సర్వర్ పాషా, రమేష్ రెడ్డి, మల్లేష్ యాదవ్, శీలం స్వామి, సుంచు గణేష్, బిజెపి సీనియర్ నాయకులు మట్టా వెంకటేశ్వర్ రెడ్డి, వివిధ కుల సంఘాల నాయకులు అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఆయన జీవన గమ్యాన్ని దర్శన్ గా తీసుకొని సమాజాన్ని ముందు నడిపించాలని కోరారు



సురక్ష సేవా సంఘం ఆధ్వర్యంలో 47 మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టులో సురక్ష సేవా సంఘం ఆధ్వర్యంలో 47 మంది నిరుపేద వృద్ధులకు ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించారు. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా 512 మందికి చూపునిచ్చిన ఈ సేవా కార్యక్రమం సికింద్రాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రి మరియు శ్రీ ధన లక్ష్మి ఆప్టికల్స్ సహకారంతో కొనసాగుతోంది. జెఎన్ఎన్యుఆర్ఎం కాలనీ, అబ్దుల్లాపూర్ మెట్టు, పెద్దంబర్పేటతో పాటు వరంగల్, జనగాం, సంగారెడ్డి, వికారాబాద్, నల్గొండ జిల్లాల వృద్ధులు లాభపడ్డారు. సురక్ష రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపి శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు సభ్యులు ఆపరేషన్ల సమయంలో వృద్ధులకు అండగా నిలిచారు. కార్యక్రమంలో రాజేష్ గౌడ్, స్కై యాకుబ్, నవాను, రఘువీర్ పాల్గొన్నారు.



విజయవాడ లబ్బీపేట న్యూస్.....శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల 5.12.25 వ తేదీన మా ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రోజ్ సొసైటీ నిర్వహించిన పుష్ప రంగోలి పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలో మా విద్యార్థులు తొలి బహుమతి మరియు ద్వితీయ బహుమతి సాధించి ప్రిన్సిపల్ డాక్టర్ వివిఎస్ కుమార్ గారీ మరియు Hod డా. A అన్నపూర్ణ గారి మన్నన లను పొందారు.

## దుత్తలూరు కార్యాలయంలో ప్రభుత్వ అధికారి vro సస్పెండ్

దుత్తలూరు డిసెంబర్ 6: పున్నమి ప్రతినిధి ధనుంజయ్

దుత్తలూరు మండల లో vroగా పనిచేస్తున్న చింతల చెరువు శ్రీనివాసులు సస్పెండ్ చేస్తూ జిల్లా ఉన్నతికారులు ఆదేశాలు జారీ చేశారు ఈ వివరాలు దుత్తలూరు తహశీల్దార్ యనమల నాగరాజు వెల్లడించారు గతంలో ఏరుకొల్లు vro గా పనిచేస్తున్న సమయంలో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందకుండా



చేయడంతో పాటు వారు పట్ల దురుసుగా ప్రవర్తించడానీ గ్రామస్తులు పిర్యాదు చేశారు ఈ విచారణలో నేరం రుజువు కావడంతో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

## కొమ్మిరెడ్డి పల్లి 07వ వార్డు అభ్యర్థిగా గగనం మన్నెం నామినేషన్

## ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

పున్నమి: డిసెంబర్ 06 మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట్ మండలం: కొమ్మిరెడ్డి పల్లి గ్రామంలో గ్రామ ప్రజలు కార్యకర్తలు బలపరిచిన గ్రామపంచాయతీ కొమ్మిరెడ్డి పల్లి గ్రామ 07వ వార్డు అభ్యర్థిగా గగనం మన్నెం నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల కొరకు, ఎలాంటి అక్రమాలకు అన్యాయాలకు పాల్పడకుండా నీతి న్యాయం కోసం గ్రామ అభివృద్ధి కొరకు సహకరిస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ గ్రామ ప్రజల సమస్యల పట్ల నా వంతుగా స్వచ్ఛందంగా సేవ చేస్తాను, గ్రామ ప్రజలందరికీ యువకులకు మహిళలకు విద్యావంతులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ గ్రామ ప్రజలు అందరు కూడా మంచి మనసుతో ఆదరించి గెలిపించి ఆశీర్వదించగలరని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నాతోపాటు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## గూడూరులో సర్పంచ్ ఎన్నికలపై ఆరోపణలు అనుకూలమైన వ్యక్తులకు అవకాశాలు. అయోమయంలో గ్రామ ప్రజలు.



ముస్తాబాద్ డిసెంబర్ 6 (పున్నమి ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో పారదర్శకతపై కొత్త అనుమానాలు ఏర్పడ్డాయి స్థానికంగా వార్డ్ మెంబర్లుగా ఎవరు నిలబడుతున్నారు అన్నది ప్రాథమిక సమాచారమే ప్రజలకు తెలవకపోవడం అసంతృప్తిగా మారింది. సర్పంచిగా తనకు నచ్చిన వారిని వార్డు సభ్యులుగా వ్యక్తిగతంగా నిర్ణయించుకొని కనీసం వారు ఓటర్లకు సమీక్ష సమావేశం లేకుండా ఎవరికి తెలియకుండానే వార్డు మెంబర్లను నిర్మించుకొని నామినేషన్ వేయడం జరిగింది అయితే ఓటర్లు మా వార్డుకు మాకు తెలియకుండానే మాతో మాట్లాడకుండానే మా సమస్యలపై ఏం పోరాడుతారు మాకు అభివృద్ధి ఏం చేస్తారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రేపు ప్రతి ఒక్క వార్డుకు ఎవరు పోటీ చేసిన స్పష్టమైన ప్రణాళిక సమస్యలు ఏమున్నాయి వాటికి ఎలాంటి పరిష్కార మార్గాన్ని చూపిస్తారో నోటి మాటతో కాకుండా రాతపూర్వకంగా బాండ్ పేపర్ తో ఒక సంవత్సరం వరకు ఎలాంటి మంచి పనులు మొదలు చేయకుండా వారి సమస్యల కోసం పోరాడకుండా స్వతహా నేను రాజీనామా చేస్తానని మాకు రాతపూర్వకంగా బాండ్ రాసి ఇవ్వాలని కోరుకుంటున్నారు

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు బహుజన్ సమాజ్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీకమిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ

పున్నమి డిసెంబర్ 06 రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెంట్ మండలం: తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మల్లెల రఘు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..

అంబేద్కర్ నిష్క్రమణ భారత దేశానికి తీరని లోటు భారత రాజ్యాంగం అమలులోకి రాకముందు చదువుకు అధికారానికి నోచుకోలేదో ఆ వర్గాల గొంతుక మూగ బోయినట్లయింది అంబేద్కర్ తన జీవిత కాలం అంతయు తనకోసం తన కుటుంబాన్ని కూడా వదులు కొని ఈ బడుగు బలహీన వర్గాలే తన కుటుంబం గా భావించి వారి యొక్క హక్కుల కోసం పోరాటం చేసి భారత రాజ్యాంగం లోని ఓటు హక్కు ద్వారా వారిని రాజులుగా చేశాడు ఈ భూమి మీద మనుషులు బ్రతికే ఉన్నంత కాలం అంబేద్కర్ పేరు సజీవంగా ఉంటుందన్నారు ఇప్పటి కైన బడుగు బలహీన



వర్గాలు ఓటు హక్కును, భారత రాజ్యాంగాన్ని తెలుసుకొని బి ఎస్ పి జెండా క్రింద అధికారం వైపు పయనించాలని అన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వద్దిగళ్ళ బాబు, ఉపాధ్యక్షులు లపంగి రాజు,సోషల్ మీడియా కన్వీనర్ ఏర్పుల రవి కుమార్, ఇంజాపూర్ వార్డు అధ్యక్షులు మీసాల రవి కుమార్, సీనియర్ నాయకులు భూతం రమణ యడవల్లి శ్యామ్ కుమార్, కొమ్మని దర్శన్, గుడ్ల శ్రీనివాస్, గుర్రం మురళి, రమేష్ నాయక్, తదితరుల పాల్గొన్నారు.

## అంబేద్కర్ విలువలకు అంకితమైన గూడూరు యువత -ఘన నివాళులతో వర్ధంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం (పున్నమి ప్రతినిధి )ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళి అర్పించిన గ్రామ యువకులు గూడూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రజలు గ్రామ పెద్దలు యువకులు కలిసి ఘన నివాళులు అర్పించారుఆయనను స్మరించుకుంటూ సామాజిక న్యాయం సమానత్వం కోసం ఆయన చేసిన సేవలను కొని ఆడారు సామాజిక చైతన్యం విద్య ప్రాముఖ్యత పై అంబేద్కర్ ఆలోచనలను ప్రజల్లో వ్యాప్తి చేయాలని సందర్భంగా ప్రముఖులు ఉపన్యాసించారుఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చాకలి రమేష్ గారు మరియు మాజీ సర్పంచ్ గారైన ఏదునూరి కిషన్ గారు

అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చాకలి పర్వతాలు మరియు తాటకార్ల ప్రభాకర్ పుల్లూరి సంతోష్ మరియు గ్రామ కమిటీ సభ్యులబి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదునూరి శ్రీనివాస్ మరియు వంగూరి దిలీప్ మరియు. గ్రామ యువకులు ప్రజలు యువ నాయకులు పాల్గొని ఆయన ఆశయాలను సాధించే దిశగా యువతరం ముందుకు రావాలని కోరుతూ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు

## తిరుమలలో డ్రోన్ కెమెరా కలకలం శిలాతిరణం వద్ద డ్రోన్ కెమెరాతో హల్చల్ చేసిన భక్తుడు



తిరుపతి జిల్లా, 6 డిసెంబర్ (పున్నమి ప్రతినిధి) రామ్‌డ్రోన్ కెమెరా ఎగురవేసిన భక్తుడిని గుర్తించి సెక్టార్ 4 కార్యాలయానికి తరలించి, విచారిస్తున్న విజిలెన్స్ అధికారులు...

## తెలంగాణ రాష్ట్ర ప్రగతి దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లాలనే దృఢ సంకల్పంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పాలన సాగిస్తోంది: మంత్రి పొంగులేటి

హైదరాబాద్ డిసెంబర్(పున్నమి ప్రతి నిది)

ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈరోజు ఉన్నతాధికారులతో కలిసి గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏర్పాట్ల పురోగతిని వివరిస్తూ, పనులు యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయని, దాదాపు అన్ని పనులు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు.

2035 నాటికి రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే దీర్ఘకాలిక లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని మంత్రి తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో గత రెండు సంవత్సరాల్లో చేపట్టిన



అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమగ్ర వివరాలను ఈ గ్లోబల్ సమ్మిట్ వేదికగా ప్రపంచానికి తెలియజేయనున్నట్లు చెప్పారు.ల

ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో పేరు ప్రఖ్యాతులు పొందిన ప్రముఖులను ఆహ్వానించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రగతి, వివిధ రంగాల్లో జరుగుతున్న అభివృద్ధిపై రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను గ్లోబల్ సమ్మిట్‌లో చర్చించనున్నట్లు వెల్లడించారు.

రేపు 7వ తేదీ సాయంత్రం ముందస్తుగా డ్రైవ్ రన్ నిర్వహించి, పూర్తిస్థాయి ప్రణాళికాబద్ధంగా ఈ గ్లోబల్ సమ్మిట్‌ను ప్రపంచానికి ఒక రోల్ మోడల్‌గా నిలిచేలా ప్రభుత్వం నిర్వహించనుందని మంత్రి పేర్కొన్నారు. డిసెంబర్ 8న 2034 %-% 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.

ఇండిగో విమానాల రద్దు ప్రభావం గ్లోబల్ సమ్మిట్‌పై ఏమాత్రం ఉండదని స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వస్తున్న అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

ఇంతటి మహత్తర కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌ను విజయవంతం చేసి%ా% ప్రపంచ దేశాలకు మన రాష్ట్ర ఔన్నత్యం, సామర్థ్యాన్ని మరింత ప్రతిష్టాత్మకంగా చాటుదాం అని మంత్రి పిలుపునిచ్చారు.

## శ్రీకాకుళం:అర్బన్ పాస్టర్స్ ఫెలోషిప్, జిల్లా క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.

విశాఖ డిసెంబర్ (పున్నమి ప్రతనది)

శ్రీకాకుళం నగరంలో తెలుగు బాప్టిస్ట్ చర్చి నందు డివిజనల్ పాస్టర్స్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.



శ్రీకాకుళం, నరసన్నపేట, ఎచ్చెర్ల ,ఆమదాలవలస పాస్టర్లు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు కార్యక్రమంలో శ్రీకాకుళం శాసనసభ్యులు గోండు శంకర్ పాల్గొని ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు, పాస్టర్ల కుటుంబ సభ్యులకు బట్టలను పంపిణీ చేశారు, ఏసు బోధనలు మానవశాంతికి ప్రశాంతతకు మార్గమని ఆయన ఆలోచన విధానంతో ముందుకి నడవాలని కోరారు. కార్యక్రమంలో పాస్టర్లు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



మైలవరం నియోజకవర్గం మైలవరం మండలం యూనియన్ బ్యాంకు పక్కన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 10:30 కు భారత రాజ్యాంగ నిర్మాణ రూపకర్త దేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఈ ఎఫ్ నాయకులు ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం ఎఫ్ సీనియర్ నాయకులు బీసీ సోషల్ వెల్ఫేర్ నాయకుడు చాట్ల వీరస్వామి గారు మరియు మైలవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ గారు మరియు మైలవరం మండల అధ్యక్షుడు కోట బెనర్జీ గారు మరియు మైలవరం టౌన్ అధ్యక్షుడు ఓలేటి ఏసు గారు, కొంగల రామారావు గారు, బుద్ధి యోహాను గారు, సక్కుర్తి బాబురావు గారు, బొడ్డపాటి జమలయ్య గారు, దూరు బాలకృష్ణ గారు, మైక్ బాబురావు గారు, పత్తిపాటి ఏసురత్నం గారు, మరియు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి ఇంకొల్లు జమలయ్య గారు తదితరులు పాల్గొని అంబేద్కర్ గారికి ఘన నివాళులు అర్పించారు

## 26 ఏళ్ల మిలేనియం ఘన వార్షికోత్సవం - MACT-2025

పునమి స్టాఫ్ రిపోర్టర్ కరుకు రమేష్ చంద్ర

విశాఖపట్నం టాపర్స్కు భారీ బహుమతులు"భవిష్యత్తు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా నడుస్తోంది. అందుకు మనం సిద్ధంగా ఉండి, అవసరమైన నైపుణ్యాలను పొందాలి" అని పాత్రా ఇండియా బిపిఓ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మి ముక్కవిల్లి గారు మిలేనియం ఆప్టిట్యూడ్ %డ% కోడింగ్ టెస్ట్-2025 బహుమతి ప్రదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పేర్కొన్నారు. ట్రెండింగ్ టెక్నాలజీలను క్రమశిక్షణతో నేర్చుకుంటే ఉ ద్యోగావకాశాలు ఎంతో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. %హీూజు% వంటి పరీక్షలు విద్యార్థుల్లో పోటీ భావనను పెంచుతాయని కూడా అభిప్రాయపడ్డారు.

"ఎవరూ ఎదగడానికి ఎదురు చూసి సిద్ధం కాలేదు. ప్రారంభించడం ద్వారా మాత్రమే సిద్ధత వస్తుంది" అని వరదా రవికుమార్, సెంట్రల్ మేనేజర్, మిల్లేనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ప్రారంభ ప్రసంగంలో చెప్పారు. ఈరోజు కార్యక్రమం మిల్లేనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ 26వ వార్షికోత్సవం సందర్భంగా




నిర్వహించబడుతోందని పేర్కొన్నారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన శిక్షణతో పాటు ప్లేస్మెంట్ సహాయంపై మిల్లేనియం ఎల్లప్పుడూ దృష్టి పెట్టిందని వివరించారు.

%జ=% ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, 2023లో మిల్లీనియం ఆప్టిట్యూడ్ టెస్టు 50 లక్షల రూపాయల ప్రతిభా వేతనంతో ప్రారంభించామని, ఇందులో ఇంగ్లీష్, లాజికల్ రీజనింగ్, వర్బల్, ప్రాబ్లమ్ సాల్వింగ్, కంప్యూటర్ ఫండమెంటల్స్ వంటి ఇంటర్వ్యూలో కీలకమైన నైపుణ్యాలను పరీక్షించుకోడానికి విద్యార్థులకు అవకాశం లభిస్తుందని తెలిపారు.

ఈ సంవత్సరం మిల్లేనియం ఆప్టిట్యూడ్ %డ% కోడింగ్ టెస్ట్ 30 కళాశాలల్లో విజయవంతంగా నిర్వహించబడిందని, మొత్తం 5,500 మంది విద్యార్థులు పాల్గొన్నారని, అందులో 1,000 మంది ర్యాంకర్లుగా ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమం నిర్వహణలో సహకరించిన విశాఖ పరిసర ప్రాంతాల ప్రఖ్యాత కళాశాలల ప్రిన్సిపాళ్లు, HODలు, TPOలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మరిసెట్టి డింపుల్ (NRI ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) మొదటి ర్యాంక్ సాధించి 50,000 నగదు బహుమతి గెలుచుకున్నారని ప్రకటించారు.

2వ ర్యాంక్ – వెమనమంద స్రీ సాయి ప్రణవ్ వర్మ (ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్)

3వ ర్యాంక్ – బెజవాడ నూక శ్రీనివాసరావు (ASKకాలేజ్ ఆఫ్ టెక్ & మేనేజ్మెంట్)

4వ ర్యాంక్ – షేక్ కరీముల్లా (MVR డిగ్రీ కాలేజ్)

5వ ర్యాంక్ – చింతల గణేష్ (సెంచూరియన్ యూనివర్సిటీ)

తరువాత, బేహ్రా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ%CSE విభాగాధిపతి నారాయణరావు చొక్కాపు మాట్లాడుతూ AI పరిశ్రమల్లో విస్తరిస్తున్నప్పటికీ, దాన్ని అమలు చేయడానికి ఇంజనీర్లు అవసరమని, విద్యార్థులు తాజా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

MVR డిగ్రీ కాలేజ్ ఫ్యాకల్టీ శ్రీ బి. రత్నకుమార్, విశాఖ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ ఫిజిక్స్ హెచ్ఓడీ డాక్టర్ పి.ఎల్. సరణ్య తదితరులు మిలేనియం 26 ఏళ్ల విజయవంతమైన ప్రయాణాన్ని కొనియాడారు. VIET, సెయింట్ ఆన్స్, BVK డిగ్రీ కాలేజీల ప్రతినిధులు కూడా ఈ ఉపయోక్తమైన పరీక్ష నిర్వహణకు మిలేనియంను అభినందించారు.తర్వాత ముఖ్య అతిథి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది.

## శ్రీకాకుళం జిల్లా పోలీసు. ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితుల అరెస్ట్

విశాఖ డిసెంబర్ (పున్నమి ప్రతమిది)

సుమారు 1.71 లక్షల విలువైన కేసు ప్రాపర్టీ స్వాధీనం.చోరీ అయిన వెండి, ఇత్తడి,రాగి, కంచు సామాన్లతో పాటు నగదు రికవరీ. శ్రీకాకుళం, డిసెంబరు 04. జిల్లాలో పలు

ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను శ్రీకాకుళం రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు 1 లక్ష 71 వేల 200 రూపాయలు విలువైన చోరీ అయిన వెండి, ఇత్తడి, రాగి, కంచు సామాన్లతో పాటు నగదు రికవరీ




చేసినట్లు గురువారం శ్రీకాకుళం డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో కేసు వివరాలను డిఎస్పీ వివేకానంద వెల్లడించారు.పిర్యాది వివరాలు చింతపల్లి గోపాల కృష్ణమూర్తి, S/o లేట్ జంగయ్య, వయస్సు 53 సంవత్సరాలు, వాడబలిజ కులం, పెద్ద గానగల్లవాని పేట గ్రామం, శ్రీకాకుళం మండలం & జిల్లా వారు 26.07.2025 ఉదయం శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్లో రిపోర్ట్ ఇచ్చారు.25/26.07.2025 రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తమ గ్రామంలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో తాళాలు పగలగొట్టి వెండి కిరీటాలు, వెండి అడుగులు,వెండి దీపపు కుడ్డు,వెండి గంటా,నగదు దొంగిలించారని రిపోర్ట్ అందించారు.అరెస్టు కాబడిన ముద్దాయి వివరాలు.

A-1: ఎరుపల్లి అశోక్, S/o తాతారావు, వయస్సు 20, వాడబలిజ, జాలారిపేట గ్రామం, కల్లేపల్లి పంచాయతీ, శ్రీకాకుళం మండలం.

A-2: చోడిపల్లి వంశి, S/o అప్పారావు, వయస్సు 20, వాడబలిజ, బలరాంపురం గ్రామం, గార మండలం.

A-3: బెండి శివ ప్రకాష్, S/o చంద్రరావు, వయస్సు 22, కాలింగ, తోటాడ గ్రామం, ఆముదాలవలస మండలం. నేరస్థుల నేర ప్రవృత్తి.

ముగ్గురు ముద్దాయిలు గతంలో ఆముదాలవలస పోలీస్ స్టేషన్ పరిధిలో మోటార్సైకిల్ దొంగతనం కేసులో అరెస్ట్ అయ్యి, 45 రోజులు జైలు శిక్ష అనుభవించారు.అనంతరం చెడు వ్యసనాలకు లోనై, రాత్రి సమయంలో దేవాలయాలు & ద్విచక్ర వాహనాల దొంగతనాలు చేయడం ప్రారంభించారు.

నేరస్థులు చేసిన దొంగతనాలు నమోదు కాబడిన ప్రాంతాలు:

శ్రీకాకుళం రూరల్: సింగుపురం,పెద్ద గహనగలవాని పేట, కనుగులవానిపేట

గారలో కె. నవిరగం, కళింగపట్నం,అచ్చెనపాలెం

శ్రీకాకుళం 1 టౌన్, నందిగాంలో నరేంద్రపురం

మొత్తం సుమారు 15 కేసులలో వీరిపై ఆలయల్లో దొంగతనలు,ద్విచక్ర వాహనాలు దొంగతనలు కేసులు నమోదయ్యాయి.

అరెస్ట్ & రికవరీ వివరాలు:

తేదీ 03.12.2025 మధ్యాహ్నం 15:00 గంటలకు, శ్రీకాకుళం రూరల్ ఎస్సై కి వచ్చిన ఖచ్చితమైన సమాచారంపై:

HC-1417, PCs-357, 1246, 2161, 2191 సిబ్బంది సహాయంతో అంపోలు ప్లై ఓవర్ బ్రిడ్జి (NH-16) వద్ద ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేశారు.

విచారణలో:08 కేసుల్లో (శ్రీకాకుళం రూరల్-03, గార-03, 1టౌన్-01, నందిగాం-01) వీరే నిందితులని అంగీకరించారు.

రాత్రిపూట తాళాలు పగులగొట్టి దేవాలయాలలోని

వెండి, ఇత్తడి, రాగి, కంచు సామాన్లు & నగదు దొంగిలించినట్లు వెల్లడించారు.

మొత్తం దొంగతన సొమ్ము శ్రీకాకుళం రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పోలీసు ప్రతిభకు అభినందనలు. కేసులను చేదించడంలో చాకచక్యంగా వ్యవహరించి, ప్రతిభ కనబరిచిన అదనపు ఎస్పీ పి. శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఎస్డిపిఒ .సిహెచ్. వివేకానంద మార్గదర్శకత్వంలో

రూరల్ సర్కిల్ సిఐ కె. పైడపునాయుడు

రూరల్ ఎస్సై కే. రాము సిబ్బంది జగదీశ్, రవి, బాబురావు ను జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి, ఐపీఎస్ .వారు ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రకృతి ఆధారంగా పంటలు పండించే రైతులను ప్రోత్సహించుదాం : చిరంజీవి చౌదరి




విశాఖపట్నం డిసెంబర్ (పున్నమి ప్రతినిధి)

ప్రపంచానికి ఆహారం అందించే రైతుకు చేయూత ఇవ్వాలని ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ విభాగం సెక్రటరీ చిరంజీవి చౌదరి అన్నారు. శుక్రవారం ఉదయం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరుగుతున్న ప్రకృతి పంటల మేళాను ఆయనతో పాటు ఆంధ్ర ప్రదేశ్ జలవనరుల విభాగం స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్ సందర్శించారు. మేళాలో ఏర్పాటు చేసిన ప్రతి స్టాల్ను పరిశీలించి ప్రకృతి ఆధారంగా పండించిన పంటలు, వాటితో తయారు చేసిన ఉత్పత్తుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిద్ధ వైద్యులను సాయిప్రసాద్ శాలువా కప్పి సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో చిరంజీవి చౌదరి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేసే రైతులను ప్రోత్సహించడం సమాజం బాధ్యత అని అన్నారు. ప్రకృతి పంటల మేళాను ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రం అంతటా సిద్ధ వైద్య సేవలకు తోడ్పడుతున్న వారికి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, వారాహి ఫెడరేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హలో వైజాగ్, టెర్రస్ గార్డెన్ గ్రూప్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఓ, అగ్రి డిఎన్ఎ వెంచర్స్ సంస్థల సమన్వయంతో ఈ మేళా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికారత సంస్థ ఉత్తరాంధ్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబూరావు నాయుడు, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరి రామకృష్ణ, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, కార్యదర్శి పాలెం అశోక్, పిఎల్ఎన్ రాజు, ఎన్ నరేంద్ర, రిషి, అవని ఆర్గానిక్స్ ఉషా గజపతి రాజు, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఓ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, సిద్ధ వైద్యులు, ప్రకృతి రైతులు పాల్గొన్నారు.



కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం పున్నమి ప్రతినిధి

కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం పెద్దనేలటూర్ గ్రామంలో ఈ రోజు DR.br అంబేద్కర్ గారి 69 వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో ఉన్న యువకులు పెద్దలు అందరూ కలిసి మన రాజ్యాంగ గ్రహీత ఐనటి వంటి మన DR.br అంబేద్కర్ గారికి పులమలతో నివాళి అర్పించడం జరిగింది

## మినీ అంగన్వాడీ కేంద్రాలు ప్రధాన అంగన్వాడీ కేంద్రాలు గా మార్పు... శాసన సభ్యులు.

చింతలపూడి డిసెంబర్ (పున్నమి ప్రతినిధి)

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం చింతలపూడి నగర పంచాయతీలోని శాసనసభ్యుల వారి కార్యాలయం నందు చింతలపూడి నియోజకవర్గం లొ చింతలపూడి %×జణూ% ప్రాజెక్ట్



పరిధిలో సుమారు 29 మినీ అంగన్వాడీ కేంద్రాలు మెయిన్ అంగన్వాడి కేంద్రాలు గ పదోన్నతి పొందిన సందర్భంగా, వారికి అపాయింట్మెంట్ లెటర్లను అందజేసిన చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ గారు. ఈ కార్యక్రమం లొ సీడిపిఓ మరియు అంగన్వాడీ సూపర్వైజర్లు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏసీఏ తరుపున ఇండియా క్రికెట్ క్రీడాకారులకు జ్ఞాపికలు బహుకరణ

పునమి స్టాఫ్ రిపోర్టర్ కరుకు రమేష్ చంద్ర

విశాఖపట్నం

%రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కోచ్ గంబీర్ లకు జ్ఞాపికలు అందజేతజ్ఞాపికలు అందించిన ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ సెక్రటరీ సానా సతీష్ బాబు వైజాగ్ : ఏసీఏ%-%వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం లో ఐ.డి.ఎఫ్.సి ఫస్ట్ బ్యాంక్ సిరీస్ లో భాగంగా దక్షిణాఫ్రికా తో మూడో వన్డే తలపడేందుకు విచ్చేసిన ఇండియా క్రికెట్ టీమ్ కు ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్, సెక్రటరీ సానా సతీష్ బాబు స్వాగతం పలికారు. అనంతరం సీనియర్ ప్లేయర్స్ ఓపెనర్ బ్యాట్స్ మెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాట్స్ మెన్ విరాట్ కోహ్లీ, కోచ్ గౌతమ్ గంభీర్ లకు ఏసీఏ తరుపున జ్ఞాపికలు అందజేశారు.



ఈ కార్యక్రమంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సి.వో.వో గిరీష్ డోంగ్రీ, ఏసీఏ స్టేడియం చైర్మన్ ప్రశాంత్, ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ బండారు నరసింహారావు, కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు, ఏసీఏ కౌన్సిలర్ విష్ణు దంతు, బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్లో భారత క్రికెటర్ల సంఘం (ఐసీఏ) ప్రతినిధి చాముండేశ్వరినాథ్ లతో పాటు ఏసీఏ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడే ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ వన సమారాధన

**మధురవాడ జాతరలో నిర్వహణ**

**9 గంటలకు జివిఎంసి గాంధీ విగ్రహం నుంచి బస్ ప్రారంభం**

**మహిళలకు చీరలు పంపిణీ పిల్లలకు ప్రత్యేక బహుమతులు**

**కనువిందు చేయనున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

**జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల**

పునమి స్టాఫ్ రిపోర్టర్ విశాఖపట్నం

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్.. బ్రాడ్ కాస్ట్ ..స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో డిసెంబర్ 7న ఆదివారం వర్కింగ్ జర్నలిస్టుల వన సమారాధన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణలు తెలిపారు.. శనివారం ఇక్కడ అక్కయ్యపాలెం జంక్షన్ లోని ఒక ప్రైవేటు హొటల్లో ఏర్పాటు చేసిన యూనియన్ ల కార్యవర్గ సమావేశంలో వన సమారాధన కు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.. అనంతరం పలు అంశాలపై సభ్యులంతా చర్చించారు ..ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు, నారాయణ లు మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యుల కోసం వన సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు . ఉదయం 9 గంటలకు జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి ప్రత్యేకంగా బస్సు బయలుదేరుతుంది అన్నారు..మధురవాడ జాతరలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి అల్పాహారం ప్రారంభమవుతుందన్నారు. ఆ తర్వాత కనువిందు చేయనున్న



సాంస్కృతి కార్యక్రమాలు.. అతిథులు ప్రసంగాలు ..మహిళలకు చీరలు పంపిణీ.. పిల్లలకు బహుమతులు ఇలా అనే కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.. మధ్యాహ్నం విందు భోజనం ఏర్పాటు చేశామన్నారు. ఆ రోజు ఉదయం 9 గంటలకు జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి ప్రత్యేకంగా బస్సు సదుపాయం కల్పించామన్నారు. కావున ఈ వన సమారాధనలో జర్నలిస్టులు ,వారి కుటుంబ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని వీరు పిలుపునిచ్చారు.. జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ వంతు పాటు పడుతూనే మరోవైపు ఉగాది.. దసరా.. దీపావళి వంటి పండుగలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు..

ఈ సమావేశంలో ఫెడరేషన్ విశాఖ జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాస్,

ఆర్గనైజింగ్ సెక్రటరీ డి ..రవికుమార్

ఏ సాంబశివరావు, బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఇ. ఈశ్వరరావు.. కార్యదర్శి కె..మదన్, మళ్ళ దేవ త్రినాథ్..స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ ఆయా యూనియన్ కార్యవర్గ ప్రతినిధులు ప్రసాద్, కిషోర్, కామన్న.. కె.వి శర్మ కృష్ణమూర్తినాయుడు ,, గోపాల్, పిల్లా నగేష్ బాబు ....రాజశేఖర్, పి..నాగేశ్వరరావు తదితరులంతా పాల్గొన్నారు..

# ఫిజియోథెరపీ విద్య కావలి కే గర్వకారణం

## తొలి గ్రాడ్యుయేషన్ లో ప్రశంసలు




..కావలి, డిసెంబర్ (పున్నమి ప్రతినిధి)అన్నిరకాల విద్యలు ఉన్న కావలిలో తొలి సారిగా ఫిజియోథెరపీ విద్యను ప్రవేశపెట్టి విజయవంతం నిర్వహిస్తున్న డాక్టర్ మాధవరెడ్డి అభినందనీయులు అని యమ్ యల్ ఎ డి.వి.క్రిష్ణారెడ్డి,ఆర్ డి ఒ వంశీకృష్ణ అభినందించారు. శ్రీ లక్ష్మి ఫిజియోథెరపీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ తొలి స్నాతకోత్సవ కార్యక్రమం లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఫిజియోథెరపీ కోసం కావలి వాసులు దూర ప్రాంతాలకు పోయేందుకు అనేక వ్యయ ప్రయాసలకు లోను అవుతున్న తరుణంలో మాధవరెడ్డి కావలి లో ఈ విద్యా కేంద్రం ఏర్పాటు చేయడమే కాక ఫిజియోథెరపీ వైద్యం అందుబాటులోకి తేవడం సామాన్య మైన విషయం కాదని అన్నారు. యువతకు సులభంగా ఉపాధి అవకాశాలు కలిగించే క్రమంలో లక్ష్మి ఫిజియోథెరపీ ఇన్స్టిట్యూట్ మరింత ఉన్నత స్థాయి కి ఎదగాలని క్రిష్ణా రెడ్డి, వంశీకృష్ణ లు కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మాధవరెడ్డి మాట్లాడుతూ 2000 సంవత్సరం లో ఈ ఇన్స్టిట్యూట్ ప్రారంభం లో కావలి లో ఎందుకు అని పేరు పలువురు శ్రేయోభిలాషులు వారించారని, జన్మభూమి అయిన కావలి ప్రాంతంలో తాను నేర్చుకున్న విద్య పలువురికి అందించాలనే లక్ష్యంతో ఎన్నో ఇబ్బందుల మధ్య మొదలు పెట్టిన సంస్థ అనుకున్న లక్ష్యాన్ని సాధించిందని తెలిపారు. యన్ టి ఆర్ హెల్త్ యూనివర్సిటీ కి అనుబంధం గా ఉన్న తమ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ ర్యాంకు పొందారని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. భవిష్యత్తు లో అందరి ఆశీస్సులతో మరిన్ని విజయాలు సాధిస్తామని, తన తండ్రి నారాయణ రెడ్డి ఆశయం నెరవేరుస్తామని మాధవ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా స్నానకోత్సవంలో విద్యార్థులకు యమ్ యల్ ఎ క్రిష్ణా రెడ్డి,ఆర్ డి ఒ వంశీ కృష్ణ పంపిణీ చేశారు.కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఆనంద్ మాధవరెడ్డి అంకిత భావంతో ఎంతటి బాధ్యత అయినా చేస్తారని ఆయన పై విశ్వాసం తో తాను భాగస్వామిని అయ్యానని ఈ విజయం తనకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ యస్.గోపి కన్నన్ నేతృత్వంలో విద్యార్థుల, తల్లి తండ్రుల, సన్నిహితుల మధ్య తొలి స్నాతకోత్సవం విజయవంతం గా ముగిసింది.

# ఇక్కడ యమ్ యల్ "ఎ" అక్కడ ఎమ్ ఎల్ "సి"అల్లూరు లో అన్న రవి ఆదేశాల తో "గిరి"దగదర్తిలో ప్రజా దర్బార్ బ్రేక్...





జయప్రతాప్ రెడ్డి నెల్లూరు బ్యూరో ( డిసెంబర్ పున్నమి)కావలి తెలుగుదేశంలో పాత కాపులు కొత్త కాపుల మధ్య ఏర్పడిన విభేదాలు రచ్చకెక్కాయి. శుక్రవారం నాడు కావలిలో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పేరెంట్స్ మీట్ పెట్టగా ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర దగదర్తి మండల అనంతవరంలో పేరెంట్స్ మీట్ ఏర్పాటు చేసి గంటల కొద్దీ పిల్లలతో మమేకం అయ్యారు.అన్న బీద రవిచంద్ర ఆదేశాల మేరకు అంటూ సోమశిల ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ బీదగిరి అల్లూరు మండల తెలుగుదేశం నేతలతో కలిసి పలు పాఠశాలల్లో పేరెంట్స్ మీట్ ఏర్పాటు చేయడం గమనార్హం. ఇదే మండలం నార్త్ మోపూరులో జరిగిన పేరెంట్స్ కమిటీకి బీదా సోదరులు ఇద్దరు దూరం కావడం కూడా విశేషమే. కొద్దిరోజుల క్రితం స్వంత గ్రామమైన ఇసుకపల్లిలో బీదా సోదరుల అగ్రజుడు బీద మస్తాన్ రావు నేతృత్వంలో భారీగా పాఠశాలలో సైకిల్ పంపిణీ ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమం లో ఎమ్మెల్యే ఆలూ..చూలు లేకుండా చేయడం అధికార ప్రముఖులతో పాటు పార్టీ కేడర్ కు కూడాగ్గ్భాంతి కలిగించింది .ఇది ఇలా ఉండగా లోకేష్ దగదర్తి పర్యటన తర్వాత బీద సోదరులు తీసుకున్న" యు టర్న్" తో నూతన పరిణామాలు చోటు చేసుకోబోతున్నాయని కావలి రాజకీయాలలో ప్రచారం భారీగా నెలకొంది. ఈ క్రమంలో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి కూడా తగ్గేది లేదంటూ చేపట్టిన కార్యక్రమాలు పోటాపోటీ వాతావరణం సృష్టించాయి. ఎమ్మెల్యే జన్మదిన వేడుక సందర్భంగా బీదా బొమ్మలు లేకపోవడం చర్చకు కారణమైంది. ఇక లోకేష్ పర్యటన జరిగిన రెండు రోజులకు జరిగిన మంత్రి ఆనం కొండ బిట్రగుంట పర్యటన కూడా బీద సోదరులు దూరంగా ఉండడం ఉండడం , ఇదే సమయంలో కావలి నియోజకవర్గంలో తానే అంతా అని ఎమ్మెల్యే చేసిన ప్రకటన పార్టీ వర్గాలలో కూడా గందరగోళానికి గురిచేసింది. నియోజకవర్గం ఇన్చార్జిగా బీదా మస్తాన్ రావు పేరు తో పాటు 3 మెన్ కమిటీ ఏర్పాటు అవుతుందని ప్రచారంలో ఎమ్మెల్యే ఈ ప్రకటన చేయడం గమనార్హం . ఇదే సందర్భంలో మూసిన గుప్పిట గా ఉన్న దేశం లో సందు ఏర్పడి, కొందరు నేతలు రైట్.. లెఫ్ట్ గా తమ అజెండా లో సాధనలో అధిష్టానం ఆదేశాల మేరకు అంటూ పావులు కదుపుతున్నారు. ఇద్దరు ముఖ్య నేతలు కావలి కి దూరంగా వ్యవహారాలు నడుపు చుండగా, తెలుగు.రైతు రాష్ట్ర నేత శ్రీ హరి నాయుడు రెండు రోజుల కు ఒకసారి ముసునూరు టు తాడేపల్లి కి సీజన్ ప్యాసింజర్ గా మారడం.విశేషం. మరో పక్క లోకేష్ ఆదేశాల తో ఆయన స్వంతంగా కోటి రూపాయలు మంజూరు చేయించుకోవడం సంచలమే..తాజాగా దగదర్తి లో ప్రజాదర్బార్ చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించగా అది ఆగిపోవడం అధిష్టానం ఆగ్రహంతోనే అని సమాచారం అయితే వర్షాల వల్లనే ఆగింది తప్ప మరొకటి కాదని మరొక ప్రచారం కూడా నెలకొనగా తాము ఆదేశించేంతవరకు దగదర్తిలో ఎలాంటి కార్యక్రమాలు చేయవద్దని అధిష్టానం ఇచ్చిన ఆదేశాలతోనే దర్బారు ఆగిందని చెప్తున్నారు. ఒక వార్డులో ఇంటింటికి చేపట్టి దగదర్తి లో ప్రజా దర్బారు చేపట్టడం వెనుక ఎమ్మెల్యే వ్యూహం కావలిలో హాట్ టాపిక్ గా మారింది. . కావలి సొంత నియోజకవర్గంగా పేర్కొనే ఎమ్మెల్సీ రవిచంద్ర కావలి పట్టణంలో జరిగిన ఆటో డ్రైవర్ల ఆగదు పంపిణీకి కానీ పార్టీ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కూడా దూరంగానే ఉండిపోయారు. ఒక కార్యక్రమం కు తిరుపతి జిల్లాలోని వెంకటగిరి లో మొక్కుబడి గా పాల్గొన్నారు.ఈ క్రమంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కు కావలి ప్రజలు పేరు తో ఏర్పాటు చేసిన స్వాగత ఫ్లెక్సీ లో తమ నేతల బొమ్మలు లేకపోవడం తో బీదా అనుచరులు "గుస్సా" కనిపిస్తోంది.

# రౌడీలపై జిల్లా పోలీస్ శాఖ ఉక్కు పాదం

పొదలకూరు డిసెంబర్ (పున్నమి ప్రతినిధి)నెల్లూరు జిల్లాలో రౌడీయిజం చేసే వారిపై ఉక్కు పాదం మోపేందుకు జిల్లా పోలీస్ శాఖ సమయాత్తమైంది. సేకరించిన సమాచారం మేరకు ఇటీవల కాలంలో జిల్లాలో జరుగుతున్న కొన్ని సంఘటనలను ఉన్నతాధికారులు సీరియస్ గా తీసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఉపేక్షించేది లేదని కఠిన చర్యలకు పూనుకున్నారు. మూడు కేసులు ఎవరు పైన అయినా ఉంటే వారిపై రౌడీషీట్, ఐదు కేసులు నమోదైతే పీడీ యాక్ట్ నమోదుకు పోలీస్ శాఖ సంసిద్ధమయింది. రాష్ట్ర పోలీస్ శాఖ సూచనతో ఈ మేరకు జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఎవరెవరు పైన మూడు కేసులు ఉన్నాయి.. ఐదు కేసులు ఎంతమందిపై ఉన్నాయన్న డేటాను పోలీస్ స్టేషన్లో వారీగా సమగ్ర సమాచారాన్ని సేకరిస్తున్నారు. రౌడీయిజం, దౌర్జన్యాలు చేస్తే ఇక కటకటాల్లోకి వెళ్లేలా పోలీస్ శాఖ ఉన్నతాధికారులు జిల్లా వ్యాప్తంగా సిఐలు, ఎస్ఐలకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. రౌడీయిజం, గంజాయి మాఫియాను అరికట్టడంలో ప్రజా ప్రతినిధులు కూడా తమ వంతు సహకారం అందించడంతోపాటు కఠినంగా వ్యవహరించాలని ఇప్పుడికే సూచనలు ఇవ్వడంతో పోలీస్ శాఖ ముందడుగు వేస్తోంది. మొత్తానికి నెల్లూరు జిల్లాలో గంజాయి మాఫియా, రౌడీయిజంకు అంతం పలికేలా ప్రణాళికను అమలు చేస్తోంది



# తీర వాసులకు ప్రతాప్ పారా హుషార్

# భూ పరిహారం పై హెచ్చరిక



జయప్రతాప్ రెడ్డి నెల్లూరు బ్యూరో ( డిసెంబర్ పున్నమి)తీర ప్రాంత వాసులను అప్రమత్తం చేస్తూ బైపాస్ సర్జరీ అనంతరం తొలి సారిగా తీర ప్రాంత గ్రామాల వాసులకు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఇచ్చిన సందేశం వైరల్ గా మారింది. ప్రతాప్ పలుకులు చాలా రోజుల తర్వాత రావడంతో అన్ని పక్షాలు శ్రద్ధగా అలకిస్తున్నారు. ఈరోజు ముఖ్యంగా మీ అందరి ఆశీస్సులతోటి , భగవంతుని ఆశీస్సులతోటి నా బైపాస్ సర్జరీ విజయవంతమై కోలుకుంటూ ఉన్నాను. కాకపోతే మాట్లాడాల్సిన పరిస్థితుల్లో ఈరోజు ఈ సందేశాన్ని పంపుతున్నాను.. తీర ప్రాంతంలోని రుద్రుకోట , అనేమడుగు , సర్వాయపాలెం , చెన్నాయపాలెం , పెద్ద పట్టపు పాలెం , తుమ్మలపెంట గ్రామాలకు సంబందించిన ఆ ప్రజలకు సంబంధించిన భూములన్ని ఈరోజు ప్రభుత్వం ఫైనల్ మీటింగ్ పెట్టబోతున్నారని సమాచారం..గతములో వైస్సార్సీపీ అధికారంలో ఉండగా.. వాళ్లకోసం 30 నుండి 40 లక్షలు నేను తెప్పించాలని చేసిన ప్రయత్నం అందరికి తెలిసిందే కాకపోతే ఎన్నికల సమయంలో ఇప్పటి ఎమ్మెల్యే కావ్య కృష్ణా రెడ్డి ఆరోజు నేను కమిషన్లకు కక్కుర్తి పడుతున్నానని, ప్రతాప్ రెడ్డి మాటలను నమ్మవద్దు 35 లక్షలు ఇప్పిస్తానని ఆరోపించారు. నేను 50 లక్షలు ఇప్పించడమే కాకుండా భూమి కోల్పోయిన కుటుంబాలకి ఉద్యోగ అవకాశం కూడా కలెక్టర్ చేత ఆ కంపెనీలో శాశ్వతంగా ఉండే విధంగా రాపి స్తానని చెప్పడం మనందరికి తెలిసిందే. . కానీ ఎమ్మెల్యే నా మీద ఆబండాలు వేయడమే కాకుండా.. వైజాగ్ మెంటల్ హాస్పిటల్ కి కూడా పంపుతాను ప్రతాప్ రెడ్డి గారికి మెంటల్ వచ్చింది అని చెప్పడం జరిగింది. అయిన కూడా వాటిని పట్టించుకోదలుచుకోలేదు.కాకపోతే ఎవరైతే ప్రజలు దానిని ప్రశ్నిస్తారో.. దాని వ్యతిరేకిస్తారో.. వాళ్ళ గొంతు నులిమే దానికి వాలని అరెస్ట్ చేస్తామని , జైల్లో పెడతామని , కేసులు పెడతామని భయభ్రాంతులకు గురి చేయడం ఈరోజు నా దృష్టికి వచ్చింది. కాబట్టి వైస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎప్పుడూ కూడా ప్రజల తరపున మాట్లాడుతాం.. మా తీర ప్రాంత మత్స్యకారుల కోసం , మా తీర ప్రాంత ప్రజల కోసం , కావలి నియోజకవర్గ ప్రజల కోసం పోరాడటమే మా ద్యేయం ఈరోజు మేమందరం అడిగేది మా తీర ప్రాంత ప్రజలకు సంబంధించిన భూములకి గిట్టుబాటు ధర కల్పించమని.. అంతేకానీ ఇక్కడ ఇండస్ట్రీలు రాకూడదని మేము వ్యతిరేకం కాదని ఈ విషయాన్ని ప్రజలందరూ కూడా గుర్తు పెట్టుకోవాలి చదువుకున్న విజ్ఞులు కూడా గుర్తు పెట్టుకోవాలి . అందుకే ఈరోజు నాకు మాట్లాడేదానికి కష్టంగా ఉన్న కూడా ఈ సందేశాన్ని ఇవ్వాలని ఈరోజు నేను తీర ప్రాంత ప్రజల కోసం , తీర ప్రాంత గ్రామాల కోసం ఈ సందేశాన్ని ఇస్తున్నాను.

# అగ్నిప్రమాద గిరిజనులకు రెడ్ క్రాస్ సాయం

కావలి, డిసెంబర్ (పున్నమి ప్రతినిధి)అల్లూరు మండలం సింగపేట చెలిక సంఘానికి చెందిన ఏకుల చిన చెంచయ్య, వెంకమ్మ దంపతుల ఇల్లు ఇటీవల అగ్నిప్రమాదానికి గురైంది. అసోసియేషన్ ఫర్ ది రూరల్ డెవలప్మెంట్ (ఏఆర్ డి ) సంస్థ వ్యవస్థాపకులు బషీర్ సూచన మేరకు వారికి రెడ్ క్రాస్ తక్షణ సహాయం అందజేశారు. నూతన దుస్తులు, దుప్పట్లు, వంటపాత్రల సెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ విపత్తు నిర్వహణ విభాగం కన్వీనర్ జనిగర్ల మనోహర్, రెడ్ క్రాస్ బాధ్యులు డి రవిప్రకాష్, కె హరినారప రెడ్డి, బెజవాడ ప్రసన్నకుమార్, బియస్ ప్రసాద్ పాల్గొన్నారు.



# మన్నేటి ఆర్థిక సాయం

కావలి, డిసెంబర్ (పున్నమి ప్రతినిధి) గత నెలలో ఉదయగిరి మంగళగిరి కాలనీకి చెందిన మైదుకూరు శ్రీనివాసులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మన ఫౌండేషన్ చైర్మన్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.10 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఆసుపత్రిలో అయిన ఖర్చు కు సంబంధించి కంప్యూటర్ పత్రాలను సిద్ధం చేస్తే సీఎం సహాయనిధికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ద్వారా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.





# ఘనంగా మాదాల జానకిరామ్ వర్ధంతి

నెల్లూరు డిసెంబర్ (పున్నమి ప్రతినిధి)మాజీ మంత్రివర్యులు, జై ఆంధ్ర ఉద్యమనేత కీర్తి శే షులు మాదాల జానకిరామ్ ఎనిమిదవ వర్ధంతి కార్యక్రమం శనివారం నెల్లూరు లోని ఆయన స్వగృహం లో ఘనంగా జరిగింది. ఈసందర్భంగా కుటుంబ సభ్యులు, అభిమానులు, సన్నిహితులు మాదాల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఉదయగిరి నియోజకవర్గం లో, ఆయన చేసిన అభివృద్ధి పనులు, రాష్ట్రము లో ఆయన తో ఉన్న, సన్నిహిత సంభందలను గుర్తు చేసుకొన్నారు కార్యక్రమం లో కుటుంబ సభ్యులు లతో పాటు నర్రా శ్రీధర్, సీనియర్ జర్నలిస్ట్ వి రామచంద్ర మూర్తి, రవికుమార్ జనార్దన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# అల్లూరు లో ఘనంగా పేరెంట్స్ మీట్సోమశిల ప్రాజెక్టు నేత గిరి ఆధ్వర్యంలో



కావలి.డిసెంబర్ (పున్నమి ప్రతినిధి) అల్లూరు మండలంలోపెన్నా డెల్టా వైస్ చైర్మన్ బీద గిరి ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల పేరెంట్స్ కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. స్కూల్స్ నార్త్ మోపూరు, ఈస్ట్ గోగులపల్లి హైస్కూల్ను× అల్లూరు లో సుబ్బయ్య బడి,బోర్డు స్కూల్, రామకృష్ణ విద్యాసంస్థలకు సంబందించిన సమస్యలు, మరియు, విద్యార్థిని విద్యార్థులకు దూర ప్రాంతగ్రామాలనుంచి వస్తున్న వారికిగౌ శాసనమండలి సభ్యులు శ్రీ బీద రవిచంద్ర సూచనల మేరకుదాతలు సహకారం తో సైకిళు ఇవ్వడానికి ప్రణాళికతయారు చేయమని హస్కూల్స్ సిబ్బందనికోరడం జరిగింది . స్కూల్స్ నందుఇన్ఫ్రాస్ట్రక్చర్, గురించి, పరిశీలించారు . ఈ కార్యక్రమంలో అల్లూరు మండల నాయకులు ,పి.ఎ సీయస్ చైర్మన్ పలగాటి× శ్రీనివాసులు రెడ్డి గారు, సాగు నీటి సంఘం అధ్యక్షులుమేడ కృష్ణారెడ్డి, నీలపురెడ్డి హరీష్ రెడ్డి×అల్లూరు మండల అధ్యక్షులు బండి శ్రీనివాసులు రెడ్డి , అల్లూరు అధ్యక్షులు రామిశెట్టికృష్ణచైతన్య పాల్గొన్నారు .

Printed By: Sarvepalli Koteswara Rao, 27/1/919, Putta Street, Balaji Nagar, Nellore - 524 002, A.P. Edited, Printed, Published by S.Koteswara Rao, 27/1/919, Putta Street, Balaji Nagar, Nellore - 524 002. A.P.
Published at 27/1/919, Putta Street, Balaji Nagar, Nellore - 524 002. A.P. Owned by S.Koteswara Rao, Printed at Vijaya Graphics, 27/1/919, Putta Street, Balaji Nagar, Nellore - 524 002. A.P.
Editor : Sarvepalli Koteswara Rao.Tele Fax : 0861-2317930, Cell : 9440275034, e-mail : punnami.news@gmail.com